ఆధ్యాత్మిక వైభవం తెచ్చిన ఘనత కేసీఆర్‌దే..

• గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి

ధరూరులో బండారు ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే బండ్లతో నాయకులు

ధరూరు, ఏప్రిల్ 22 : పల్లెల్లో ఆధ్యాత్మిక వైభవం తెచ్చిన ఘనత బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్ చెందుతుందని గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి అన్నారు. మండలంలోని మార్లబీడు గ్రామంలో మాజీ సర్పంచ్ సుజాతాశ్రీరాములు ఆధ్వర్యంలో సోమవారం ఏర్పాటు చేసిన ఆంజనేయ స్వామి ధ్వజ స్తంభం, బొడ్రాయి ప్రతిష్ఠాపనలో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. అంతకు ముందు మండల కేంద్రంలో కట్ట బీరలింగేశ్వర స్వామి ఆలయంలో బండారు ఉత్సవాల్లో ఎమ్మెల్యే పాల్గొని పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడి విజ్ఞానాన్ని బోధిస్తే, గుడి ఆధ్యాత్మిక జీవన విధానంలో అందరం ఎలా కలిసి ఉండాలో నేర్పిస్తుందన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ సుదర్శన్ రెడ్డి, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు డీఆర్ విజయ్‌కుమార్, కేటీదొడ్డి మండలాధ్యక్షుడు ఉరుకుందు, కేటీదొడ్డి జెడ్పీటీసీ రాజశేఖర్, బీఆర్‌ఎస్ సీనియర్ నాయకులు గడ్డం కృష్ణారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, మల్లికార్జున్‌రెడ్డి, రాఘ వేంద్రరెడ్డి, ఆనంద్ రెడ్డి, కురువ కులస్తులు, గ్రామ పెద్దలు, నాయకులు గ్రామ పెద్దలు మహిళలు పాల్గొన్నారు.

అంజన్నను దర్శించుకున్న ఎమ్మెల్యే

మల్దకల్, ఏప్రిల్ 22 : మండల కేంద్రం శివారులోని అడవి ఆంజనేయ స్వామిని సోమవారం ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయం వంశస్థుడైన నాయికి మధు, అర్చకుడు రమేశాచారి ఎమ్మెల్యేకు స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ రాజశేఖర్, వైస్ ఎంపీపీ సుదర్శన్‌రెడ్డి, బీఆర్ శ్రీధర్, ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

ప్రణాళికాబద్ధంగా పనులు చేసుకోవాలి

• వనపర్తి జెడ్పీ చైర్మన్ లోకనాథ్‌రెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న జెడ్పీ చైర్మన్ లోకనాథ్‌రెడ్డి

పెద్దమందడి, ఏప్రిల్ 22 : ప్రణాళికాబద్ధంగా పనులు చేసుకుంటే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని జెడ్పీచైర్మన్ లోకనాథ్‌రెడ్డి అన్నారు. ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ రఘుప్రసాద్ అధ్యక్షతన సోమవారం నిర్వహించిన మండల సర్వ సభ్య సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు కలిసికట్టుగా ఓ ప్రణాళికతో పనులు చేస్తే గ్రామాలు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తాయని పేర్కొన్నారు. వేసవిని దృష్టిలో పెట్టుకొని గ్రామాల్లో తాగు నీటి సమస్య రాకుండా చూసుకోవాలని అధికారులను సూచించారు. గ్రామాల్లో ఉపాధి పనులు చేస్తున్న కూలీలకు ఓఆర్‌ఎస్ ప్యాకెట్లను ప్రతిరోజూ ఇవ్వాలని సూచించారు. పనులు జరుగుతున్న ప్రదేశంలో కూలీలకు నీడ కోసం టెంట్లు వేయించాలన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ రఘుపతిరెడ్డి, ఎంపీవో శ్రీరామ్‌రెడ్డి, వైస్ ఎంపీపీ భారతి అధికారులు, ఎంపీటీసీలు ఉన్నారు.

విద్యార్థులు అభద్రతా భావానికి గురికావొద్దు

మల్దకల్, ఏప్రిల్ 22 : ఇంటర్, టెన్త్ పరీక్షలు రాసిన విద్యార్థులు ఫలితాల దృష్ట్యా ఫెయిల్ అయితే అభద్రతా భావాలకు గురికావద్దని మండల వైద్యాధికారిణి స్వరూపారాణి సూచించారు. సోమవారం ఆమె పీహెచ్‌సీలో విలేకరులతో మాట్లాడుతూ ఈ పరీక్ష ఫలితాలు మీ జీవితాలకు దిశా నిర్దేశం కాదని మళ్లీ సప్లిమెంటరీ పరీక్షలు రాసి పాస్ కావచ్చని తెలిపారు. విద్యార్థులు ఒత్తిడికి లోనై తప్పుడు నిర్ణయాలు తీసుకోవద్దని, ఒక వేళ మానసికంగా ఒత్తిడి గురైతే టోల్ ఫ్రీ నెంబర్ 14416కు కాల్ చేస్తే తప్పకుండా మీకు పరిష్కారం లభిస్తుందన్నారు.

జొన్నల కొనుగోలు కేంద్రం ప్రారంభం

రాజోళిలో జొన్నల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న అధికారులు

రాజోళి, ఏప్రిల్ 22: మండల కేంద్రంలోని పచ్చర్ల, రాజోళిలోని రైతువేదికలో పిఏసీసీఎస్ వడ్డేపల్లి సంఘం ఆధ్వర్యంలో జొన్నల కొనుగోలు కేంద్రాన్ని సోమవారం ప్రారంభించారు. రైతులు జొన్నల కొనుగోలు కేంద్రాలను వినియోగించుకోవాలని ఏఈవో ధీరజ్ తెలిపారు. రైతుకు క్వింటా రూ.3180 కొనుగోలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏఈవోలు చంద్ర శేఖర్ ఆచారి, పీఏసీసీఎస్ సీఈవో రవి కుమార్, సిబ్బంది శ్రీనివాసాచారి, మద్దిలేటి, రాంబాబు, రైతులు వెంకటేశ్, ముగ్గెన్న తదితరులు పాల్గొన్నారు.

SHRIRAM Finance వాహనములు అమ్మబడును

SNo.	VEHICLE ID.	VEHICLE DESCRIPTION	MODEL
1	TS32T1766	MAHINDRA 475 DI	2017
2	TS06EF1820	SWARAJ 843 XM	2015

గమనిక: పైన తెలుపబడిన వాహనములు క్రింద కనబరచిన తేదీల యందు వేలం వేయబడును. తేది : 23RD, 30-04-2024
అడ్రస్ : శ్రీరామ ఆటో మాల్ యార్డ్, భూత్పూర్, MBNR
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్
D.No.7-40/1, శ్రీనివాసపూర్, పెబ్బేర్ రోడ్, వనపర్తి
Cell: 9849900287, 08545 - 230045

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED
★హైదరాబాద్‌లో ఆర్థికంగా స్థిరపడడానికి అద్భుత అవకాశం కష్టపడి పనిచేసే వారికి మంచి సంపాదన, ఫ్రీ వసతి + భోజనం కలదు. ఫోన్: 8121748850
NT-340425

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794

కాంగ్రెస్‌కు ఓటుతోనే బుద్ధి చెప్పాలి

• ఖిల్లాఘణపురం ఎంపీపీ కృష్ణానాయక్, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు రాళ్ల కృష్ణయ్య
• ఖిల్లా ఘణపురం, శ్రీరంగాపురం మండలాల్లో జోరుగా బీఆర్‌ఎస్ ఎన్నికల ప్రచారం

ఖిల్లాఘణపురం మండలంలోని గ్రామాల్లో ఎన్నికల ప్రచారం చేస్తున్న ఎంపీపీ కృష్ణానాయక్, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు రాళ్ల కృష్ణయ్య

ఖిల్లాఘణపురం, ఏప్రిల్ 22 : గ్యారెంటీల పేరుతో అబద్ధాలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ గ్యారెంటీలను అమలు చేయకుండా కాలయాపన చేస్తుందని అలాంటి పార్టీకి ప్రజలు ఓటుతోనే బుద్ధి చెప్పాలని ఎంపీపీ కృష్ణానాయక్, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు రాళ్లకృష్ణయ్య అన్నారు. మండలంలోని సల్కలాపూర్, పర్వతాపూర్ గ్రామాల్లో సోమవారం నాగర్‌కర్నూల్ బీఆర్‌ఎస్ ఎంపీ అభ్యర్థి ఆర్‌ఎస్ ప్రవీణ్‌కు మార్‌కు మద్దతుగా బీఆర్‌ఎస్ నాయకులతో కలిసి వారు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆచరణ సాధ్యం కానీ హామీలు ఇచ్చి రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి హామీలను గాలికి వదిలేసిందని విమర్శించారు. హామీలు అమలు చేయని కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాలని, రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో విద్యావంతుడైన ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్‌కు ఓటేసి భారీ మెజార్టీతో గెలిపిం చుకుందామని పిలుపునిచ్చారు. అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు చేసిన తప్పును మరోసారి చేయొద్దన్నారు. గ్రామాల్లోకి వచ్చే కాంగ్రెస్ నాయకులను ఇచ్చిన హామీలు ఏమయ్యాయని అడగాలని ప్రజలకు సూచించారు. మండలం నుంచి బీఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థికి భారీ మెజార్టీని అందిద్దామని ఓటర్లను కోరారు. కార్యక్రమంలో సమన్వయకర్త నందిమల్ల అశోక్, జెడ్పీటీసీ సామ్యనాయక్, మన్నెంగౌడ్, ఆంజనేయులుగౌడ్, మాజీ సర్పంచ్ నిర్మలాసుదర్శన్, నాగిరెడ్డి, లోకయ్య, బాలస్వామి, మల్లేశ్ గౌడ్, మల్లారెడ్డి, బాలయ్య, రాములు, వెంకటేశ్, తార్యానాయక్, బాగన్న, బుచ్చిరెడ్డి పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ అభ్యర్థిని గెలిపించాలి

పెబ్బేరు, ఏప్రిల్ 22 : పార్లమెంట్ ఎన్నికల్లో నాగర్‌కర్నూల్ నియోజకవర్గం నుంచి బీఆర్‌ఎస్ తరపున పోటీ చేస్తున్న ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్‌ను అధిక మెజార్టీతో గెలిపించాలని బీఆర్‌ఎస్ జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్ కోరారు. సోమవారం ఆయన శ్రీరంగాపురం మండలం తాటిపాములలో పర్యటించారు. స్థానిక చెరువు వద్ద ఉన్న మత్స్యకారులను కలుసుకొని బీఆర్‌ఎస్‌కు మద్దతివ్వాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో నాయకులు వెంకటస్వామి, జగన్నాథంనాయుడు, సుదర్శన్‌రెడ్డి, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం

వనపర్తి టౌన్, ఏప్రిల్ 22 : నాగర్‌కర్నూల్ పార్లమెంట్ బీఆర్‌ఎస్ ఎంపీ అభ్యర్థి ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్‌ను గెలిపించాలని సోమవారం జిల్లా కేంద్రంలోని పలు కాలనీల్లో బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు రమేశ్‌గౌడ్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చలేదని , రైతులకు రుణమాఫీ, రైతుబంధు పూర్తి స్థాయిలో అందించలేదని, రైతులకు ధాన్యం కొనుగోలుకు రూ.500 బోనస్ ఇస్తామని ఇవ్వలేదన్నారు. మోసపూరిత కాంగ్రెస్‌ను ఓడించి బీఆర్‌ఎస్‌ను గెలిపించాలన్నారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ పట్టణ కార్యదర్శి గంధం పరంజ్యోతి, నీలస్వామి, నాగన్నయాదవ్, గిరి, జోయెబ్, దానియేలు, చంద్రయ్య, తోట శ్రీను, ఇంతియాజ్ ఉన్నారు.

జిల్లా కేంద్రంలో ఇంటింటి ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ పట్టణాధ్యక్షుడు రమేశ్‌గౌడ్

తాటిపాములలో మత్స్యకారులను కలుసుకున్న బీఆర్‌ఎస్ జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్

అభివృద్ధికి ఓటు వేయండి

• ఎమ్మెల్యే మేఘారెడ్డి

మాట్లాడుతున్న ఎమ్మెల్యే మేఘారెడ్డి

వనపర్తి టౌన్, ఏప్రిల్ 22 : వనపర్తి అభివృద్ధికి ఓటేయాలని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం జిల్లా కేంద్రంలోని నందిహిల్స్‌లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వనపర్తి ప్రజల చిరకాల వాంఛ అయిన రైల్వే లైన్ సర్వేకు రూ.7కోట్లు మంజూరయ్యాయని , రైల్వే లైన్ పూర్తి కావాలంటే నాగర్‌కర్నూల్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి మల్లు రవి గెలవాలని ఆయన సూచించారు. జర్నలిస్టులకు ఎప్పుడూ అండగా ఉంటానని తనపై కొంతమంది అనేక అపోహాలు సృష్టిస్తున్నారన్నారు. ఎన్నికల సమయంలో మాట్లాడడం సరికాదని, ఎన్నికల తర్వాత అందరికీ ఇళ్ల పట్టాలు ఇచ్చే బాధ్యతను తీసుకుంటానన్నారు. ఆత్మీయ సమ్మేళనంలో మున్సిపల్ చైర్మన్ పుట్టపాకల మహేశ్, వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణ, ఇతర నాయకులు తదితరులు ఉన్నారు.

నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

అలంపూర్, ఏప్రిల్ 22: సైబర్ మోసాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అలంపూర్ ఎస్సై నాగరాజు పేర్కొన్నారు. పోలీస్ శాఖ జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మండలంలోని లింగనవాయిలో సోమవారం కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డయల్ 100, రోడ్డు సేఫ్టీ, సైబర్ నేరాలపై తీసుకోవాల్సిన జాగ్రత్తలు, మాధకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే నష్టాలు, పోక్సో కేసుల పర్యావసానం, సీసీ కెమెరాల ఉపయోగాలు, ట్రాఫిక్ నిబంధనలు, ప్రమాదాలు జరిగినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలువంటి వాటిపై అవగాహన కల్పించారు. మండలంలోని ఆయా గ్రామాలు, పట్టణాల్లో జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు వారానికి రెండురోజుల చొప్పున ముందుగానే సమాచారమిచ్చి అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నట్లు వివరించారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

వివాహిత ఆత్మహత్యా యత్నం

మానవపాడు, ఏప్రిల్ 22: భర్త వేధింపులు భరించలేక వివాహిత ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఘటన మండలంలోని పెద్దపోతులపాడులో చోటుచేసుకున్నది. ఎస్సై చంద్రకాంత్ కథనం ప్రకారం.. కర్నూలు జిల్లాలోని ఉయ్యాలవాడకు చెందిన పరశురాముడితో పెద్దపోతులపాడుకు చెందిన సుకన్యకు 10ఏండ్ల కిందట వివాహమైంది. సుకన్య కర్నూలులోని సహస్ర దవాఖానలో ఆయాగా పని చేస్తోంది. భర్త కొంతకాలంగా తాగుడుకు బానిస కావడంతోపాటు అప్పులు చేశాడు. ఇటీవల సుకన్య పండగ కోసం పుట్టింటికి వచ్చింది. ఈనెల 20వ తేదీన రాత్రి 10గంటలకు భర్త ఫోన్ చేసి తాను చేసిన అప్పులు చెల్లించాలని బెదిరింపులకు పాల్పడ్డాడు. గతంలో కూడా ఇలా వేధించేవాడు. భర్త వేధింపులు భరించలేక 20వ తేదీన అర్ధరాత్రి ఇంట్లో ఉన్న గుర్తు తెలియని టాబెట్లు మింగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. ప్రస్తుతం కర్నూల్‌లోని సహస్ర దవాఖానలో చికిత్స పొందుతున్నది. సుకన్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

కార్యకర్తలు సన్నద్ధం కావాలి

పెబ్బేరు, ఏప్రిల్ 22 : మండలంలో మంగళవారం జరుగనున్న బీఆర్‌ఎస్ పార్టీ ఎన్నికల ప్రచారానికి కార్యకర్తలు సన్నద్ధం కావాలని మండలాధ్యక్షుడు వనం రాములు పిలుపునిచ్చారు. సోమవారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ఉమ్మడి మండల ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో జరిగిన పొరపాట్లను సరిదిద్దుకుంటూ ముందుకు సాగాలని సూచించారు. ఎన్నికల ప్రచార కార్యక్రమానికి నాగర్‌కర్నూల్ బీఆర్‌ఎస్ అభ్యర్థి ప్రవీణ్‌కుమార్, మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి, మాజీ ఎంపీ రావుల చంద్రశేఖర్‌రెడ్డి హాజరవుతున్నారని తెలిపారు. సమావేశంలో మున్సిపల్ చైర్‌పర్సన్ కరుణశ్రీ, వైస్‌చైర్మన్ కర్రెస్వామి, పట్టణాధ్యక్షుడు దిలీప్‌రెడ్డి, మార్క్‌ఫెడ్ డైరెక్టర్ విజయకుమార్, సింగిల్ విండో అధ్యక్షుడు జగన్నాథం, రైతు బంధు సమితి అధ్యక్షుడు గౌడానాయక్, నాయకులు పెద్దింటి వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

‘పార్లమెంట్’ బరిలో ఆటో డ్రైవర్

• పిరమిడ్ పార్టీ ఎంపీ అభ్యర్థి ప్రసంగి నామినేషన్

ఇటిక్యాల, ఏప్రిల్ 22 : నాగర్‌కర్నూల్ ఎంపీ స్థానానికి ఇటిక్యాల మండలం ఉదండాపురం గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ ప్రసంగి పిరమిడ్ పార్టీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు. సోమవారం కందనూలులోని కలెక్టరేట్‌లో ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఉదయ్‌కుమార్‌కు ప్రసంగి నామినేషన్ పత్రాలను అందజేశారు. ఈయన గతంలోనూ రెండుసార్లు అసెంబ్లీ ఎన్నికల్లో అలంపూర్ నియోజకవర్గం నుంచి పిరమిడ్ పార్టీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు. పేద కుటుంబానికి చెందిన ప్రసంగి కళాకారుడిగా డప్పు మోగిస్తూ, గజ్జకట్టి నృత్యం చేస్తూ తెలంగాణ ఉద్యమంలో చురుకుగా పాల్గొన్నారు.

నామినేషన్ పత్రాలను కలెక్టర్‌కు అందజేస్తున్న ప్రసంగి

కానిస్టేబుల్ కుటుంబాలకు పోలీస్ శాఖ అండ

• జోగులాంబ గద్వాల ఎస్పీ రితిరాజ్
• బాధిత కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా అందజేత

చెక్కు అందజేస్తున్న జోగులాంబ గద్వాల ఎస్పీ రితిరాజు

గద్వాల అర్బన్, ఏప్రిల్ 22 : పోలీసుల కుటుంబాలకు పోలీస్‌శాఖ ఎప్పుడూ అండగా ఉంటుందని ఎస్పీ రితిరాజు అన్నారు. ఉండవల్లి మండలం పోలీస్‌స్టేషన్ విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ రాజశేఖర్ 2020 డిసెంబర్, రాజోళిలో విధులు నిర్వహిస్తున్న శంకర్‌గౌడ్ 2021 జనవరిలో రోడ్డు ప్రమాదంలో మృతిచెందారు. పోలీస్ శాఖ నుంచి మంజూరైన ఎక్స్‌గ్రేషియా రూ.2లక్షల విలువైన చెక్కులను సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో బాధిత కుటుంబాలకు లక్ష చొప్పున ఎస్పీ అందజేశారు. కార్యక్రమంలో కార్యాలయ ఏవో సతీశ్, సూపరింటెండెంట్ నాగేందర్, కానిస్టేబుల్ రాజశేఖర్ భార్య శంకరమ్మ, శంకర్‌గౌడ్ తల్లిదండ్రులు మునేశ్వరమ్మ, వెంకన్న గౌడ్ పాల్గొన్నారు.

ఫిర్యాదులపై చర్యలు తీసుకోవాలి

గద్వాల అర్బన్, ఏప్రిల్ 22 : పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదుపై తక్షణమే స్పందించి చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని ఎస్పీ రితిరాజ్ పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి జిల్లా వ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుంచి 10 మంది ఫిర్యాదుదారులు తమ ఫిర్యాదులను ఎస్పీకి అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ బాధితులు నిర్భయంగా పోలీస్ స్టేషన్‌కు వచ్చి సమస్యలు తెలపాలని సూచించారు.

పోలీస్ ‘ప్రజావాణికి’ 8 ఫిర్యాదులు

వనపర్తి టౌన్, ఏప్రిల్ 22 : జిల్లా కేంద్రంలోని ఎస్పీ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన పోలీస్ ప్రజావాణికి 8 ఫిర్యాదులు అందాయని ఎస్పీ రక్షితామూర్తి తెలిపారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదుదారులతో ఆమె స్వయంగా మాట్లాడి ఫిర్యాదులను స్వీకరించి సంబంధిత అధికారులకు చట్టపరంగా సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. పరస్పర గొడవలు 2, భార్యాభర్తల ఫిర్యాదులు 4, భూతగాదాలు 2 అందాయని పేర్కొన్నారు.

బకాయిలను చెల్లించాలి

వనపర్తి టౌన్, ఏప్రిల్ 22 : కళాశాలలో పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను వెంటనే చెల్లించాలని ప్రైవేట్ కళాశాలల యాజమాన్య సభ్యులు సోమవారం ప్రణాళికా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా యాజమాన్య సభ్యులు మాట్లాడుతూ మూడేండ్ల నుంచి ప్రైవేట్ డిగ్రీ కళాశాలకు రావాల్సిన బకాయిలు రాలేదని, దోస్త్ ద్వారా ప్రైవేట్ కళాశాలల్లో సీట్ల భర్తీ జరగడం లేదని, వెంటనే దోస్త్‌ను నిలిపివేయాలని, ప్రభుత్వ అధికారులతో మాట్లాడి సమస్యలను పరిష్కరించాలని చిన్నారెడ్డిని కోరారు. కార్యక్రమంలో ప్రైవేట్ డిగ్రీ కళాశాలల యాజమాన్య సభ్యులు జయరామయ్య, జగదీశ్వర్, నాగరాజు, లక్ష్మారెడ్డి, సుదర్శన్‌రెడ్డి, సహదేవుడు, వినోద్ ఉన్నారు.

చిన్నారెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న ప్రైవేట్ డిగ్రీ కళాశాలల యాజమాన్య సభ్యులు

ఆత్మహత్యలు చేసుకోవద్దు

• డీఎంహెచ్‌వో శశికళ

గద్వాల అర్బన్, ఏప్రిల్ 22 : పరీక్ష ఫలితాల దృష్ట్యా విద్యార్థులు పరీక్షలో ఉత్తీర్ణత సాధించలేదని సహనం కోల్పోయి ఒత్తిడికి గురై ఆత్మహత్యకు పాల్పడొద్దని డీఎంహెచ్‌వో శశికళ సూచించారు. జిల్లా కేంద్రంలోని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో సోమవారం ఆత్మహత్యలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పరీక్షల్లో ఫెయిల్ అయ్యామని అభద్రతా భావానికి లోను కాకుండా పట్టుదలతో చదివి సప్లమెంటరీలో పాస్ కావాలని సూచించారు. ఒక వేళ మానసిక సమస్యలు ఉంటే టెలిమానస్ టోల్ ఫ్రీ నంబర్ 14416 కాల్ చేయాలని, వారు ఉచితంగా కౌన్సెలింగ్ ఇస్తారని తెలిపారు.

ఆర్థిక సాయం అందజేత

కొత్తకోట,ఏప్రిల్22 : పట్టణంలోని 5వ వార్డుకు చెందిన సమద్ భార్య అనారోగ్యంతో మృతి చెందింది. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ నాయకులు సోమవారం పార్థివదేహంపై పూలమాల వేసి నివాళులర్పించారు. ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి సూచన మేరకు బాధిత కుటుంబానికి కాంగ్రెస్ నాయకులు ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రశాంత్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు మేస్త్రీ శ్రీనివాసులు పాల్గొన్నారు.

మతోన్మాదాన్ని ఓడించాలి

వనపర్తి టౌన్, ఏప్రిల్ 22 : మతోన్మాద బీజేపీని ఓడించి లౌకిక వామపక్షాల శక్తులను ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించాలని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు జయలక్ష్మి పిలుపునిచ్చారు. సోమవారం జిల్లా కేంద్రంలో సీఐటీయూ జిల్లా సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. సమావేశంలో జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు, ఉపాధ్యక్షులు నిక్సన్, సునీత, సహాయ కార్యదర్శి రమేశ్, రాములు, వెంకటేశ్వరమ్మ, నాగేంద్రమ్మ, లక్ష్మయ్య, మద్దిలేటి ఉన్నారు.

ట్రాక్టర్, బైకు ఢీ : వ్యక్తికి గాయాలు

వనపర్తి టౌన్, ఏప్రిల్ 22 : జిల్లా కేంద్రంలోని గాంధీ చౌక్‌లో ట్రాక్టర్, బైక్ ఢీకొని వ్యక్తికి గాయాలైన ఘటన సోమవారం చోటుచేసుకున్నది. పట్టణ ఎస్సై కథనం ప్రకారం గోపాల్‌పేటకు చెందిన వాహనదారుడు జిల్లా కేంద్రంలోని గాంధీచౌక్‌లో యూటర్న్ తీసుకుంటుండగా వనపర్తి నుంచి గోపాల్‌పేట వైపు వెళ్తున్న ట్రాక్టర్ బైక్‌ను ఢీకొట్టింది. దీంతో బైక్‌పై ఉన్న యువకుడికి తీవ్ర గాయాలు కావడంతో జిల్లా దవాఖానకి తరలించారు. ట్రాక్టర్ డ్రైవర్ వాకిటి యాదగిరి , తిరుపతయ్యపై కేసు నమోదు చేశామని, బాధితుడు చికిత్స పొందుతుండడంతో ఫిర్యాదు ఇవ్వలేదని తెలిపారు. కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

గురుకులాలకు ఎంపికైన విద్యార్థులు

గోపాల్‌పేట్/రేవల్లి, ఏప్రిల్ 22: మండలంలోని మున్నూర్ ప్రాథమికోన్నత పాఠశాలకు చెందిన 12మంది విద్యార్థులు ఐదో తరగతిలో ప్రవేశంకోసం నిర్వహించిన పరీక్షలో ప్రతిభ కనబర్చి గురుకులాలకు ఎంపికయ్యారు. ఎంపికైన విద్యార్థులను ఈసందర్భంగా ఉపాధ్యాయులు, గ్రామస్తులు అభినందించారు.



గురుకులానికి ఎంపికైన మున్నూర్ యూపీఎస్ విద్యార్థులు

ముమ్మరంగా వాహన తనిఖీలు

గద్వాల అర్బన్/ఉండవెల్లి, ఏప్రిల్ 22 : పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా జిల్లా వ్యాప్తంగా ఆయా పోలీస్ స్టేషన్ల పరిధి, సరిహద్దు చెక్‌పోస్టుల్లో సోమవారం పోలీసులు చేపట్టిన తనిఖీల్లో మొత్తం రూ.6.50 లక్షలు సీజ్ చేసినట్లు ఎస్పీ రితిరాజ్ పేర్కొన్నారు. గట్టు మండలం కేంద్రంలో రూ.2.90 లక్షలు, బల్గేర చెక్‌పోస్ట్ వద్ద రూ.2.50 లక్షలు, పుల్లూరు చెక్‌పోస్ట్ వద్ద రూ.1.15 లక్షలు మొత్తం రూ.6.50 లక్షలు పట్టుకొని గ్రీవెన్స్ కమిటీకి అప్పగించినట్లు తెలిపారు.

• రూ.లక్షా20వేలు స్వాధీనం

పెద్దమందడి, ఏప్రిల్ 22 : పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో మండలంలోని మోజర్ల చెక్‌పోస్ట్ వద్ద పోలీసులు ముమ్మరంగా వాహనాల తనిఖీలు చేపట్టారు. సోమవారం నిర్వహించిన వాహనాల తనిఖీల్లో రూ.లక్షా20వేల నగదును స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై శివకుమార్ తెలిపారు. వాహనాల తనిఖీలో భాగంగా రెండు బొలేరో వాహనాల్లో రూ.60వేల చొప్పున రూ.లక్షా20వేల నగదును తరలిస్తుండగా డబ్బును స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది ఉన్నారు.

ఖిల్లాలో రూ.లక్షా70వేలు..

ఖిల్లాఘణపురం, ఏప్రిల్ 22 : పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా సోమవారం మండల కేంద్రంలో నిర్వహించిన వాహనాల తనిఖీలో రూ.లక్షా70వేల నగదును స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై శ్రీహరి తెలిపారు. ఖిల్లా ఘణపురం నుంచి ఆగారానికి బైక్‌పై వెళ్తున్న చంద్రశేఖర్ అనే వ్యక్తి వద్ద రూ.లక్షా70వేల నగదును పట్టుకొని స్వాధీనం చేసుకున్నట్లు ఆయన తెలిపారు.

రూ.50వేలు చోరీ

గద్వాల రూరల్, ఏప్రిల్ 22 : జిల్లాకేంద్రంలోని మెల్లచెర్వు రోడ్డు సమీపంలో ఉన్న హాట్ చిప్స్ షాపులో సోమవారం తెల్లవారుజామున రూ.50వేల నగదు అపహరణకు గురైన ఘటన చోటు చేసుకున్నది.ఎస్సై శ్రీనివాస్ కథనం ప్రకారం ధరూర్ మండలం గార్లపాడు గ్రామానికి చెందిన జనార్దన్ కొన్నేండ్లుగా హాట్ చిప్స్ షాపు నిర్వహిస్తూ జీవనం సాగిస్తున్నాడు. అయితే గుర్తు తెలియని దుండగులు షాపు వెనుక భాగం నుంచి షాపులోకి చొరబడి నగదు అపహరించినట్లు బాధితుడు ఫిర్యాదులో పేర్కొన్నాడు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకొని విచారణ చేపడుతున్నట్లు ఎస్సై తెలిపారు.

వెల్టూర్ బీఆర్‌ఎస్ అధ్యక్షుడిగా సురేశ్

పెద్దమందడి, ఏప్రిల్ 22 : మండలంలోని వెల్టూరు గ్రామ బీఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షుడిగా మలక్ సురేశ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం రాత్రి జెడ్పీటీసీ రఘుపతిరెడ్డి, మండలాధ్యక్షుడు వేణుయాదవ్ అధ్యక్షతన గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా మలక్ సురేశ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా సురేశ్ మాట్లాడుతూ త్వరలో జరగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో పార్టీ గెలుపు కోసం కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ దయాకర్, గ్రామ నాయకులు రఘువరన్‌రెడ్డి, యాదయ్య, చిత్తూరు కృష్ణారెడ్డి తదితరులు ఉన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

వనపర్తి టౌన్, ఏప్రిల్ 22 : హైదరాబాద్‌లోని దుర్గాబాయి దేశ్‌ముఖ్ ప్రభుత్వ మహిళా సాంకేతిక శిక్షణ సంస్థలో ప్రవేశాల కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా సంక్షేమాధికారి లక్ష్మీబాయి తెలిపారు. మూడేండ్ల పాలిటెక్నిక్ డిప్లొమా కోర్సులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని తెలిపారు. తల్లిదండ్రులు కోల్పోయిన, తల్లి లేదా తండ్రి కోల్పోయిన బాలికలు, చిల్డ్రన్ హోం మహిళలు, అక్రమ రవాణాకు గురైన బాధిత బాలికలు, దివ్యాంగుళ్లు అర్హులని చెప్పారు. ప్రతి కోర్సులో 60సీట్లు ఉంటాయని, మొత్తం 240సీట్లలో 70శాతం వీరికే కేటాయిస్తారని తెలిపారు. మే 15లోగా జిల్లా కేంద్రంలోని బాల రక్ష భవన్‌లో దరఖాస్తులు అందజేయాలన్నారు. వివరాలకు 846595 7488 నెంబర్‌ను సంప్రదించాలని సూచించారు.

ముగిసిన ఎస్‌ఏ- 2 పరీక్షలు

అయిజ, ఏప్రిల్ 22: ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులకు ఎస్‌ఏ- 2 పరీక్షలు ముగిశాయి. 15 నుంచి సోమవారం వరకు 1 నుంచి 9వ తరగతి విద్యార్థులకు ఎస్‌ఏ- 2 పరీక్షలు నిర్వహించగా.. గురువారం ఇంగ్లీష్ పరీక్ష నిర్వహించారు. మంగళవారం ఆయా పాఠశాలల్లో తల్లి దండ్రులతో సమావేశాలు నిర్వహించి, ప్రగతి పత్రాలను అందజేయనున్నట్లు ఎంఈవో నర్సింహులు తెలిపారు.